క్లుప్తంగా

చలివేంద్రాలతో భక్తులకు మేలు



చలివేంద్రం ప్రారంభిస్తున్న అదనపు కలెక్టర్

జగిత్యాల: చలివేంద్రాలతో భక్తులకు ఎంతో మేలని అదనపు కలెక్టర్ లత అన్నారు. శనివారం టీఎన్జీవో, ట్రస్మా సంఘాల ఆధ్వర్యంలో కొండగట్టులో చలివేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. చలివేంద్రం ఏర్పాటు చేయడంతో కొండగట్టుకు వచ్చే భక్తులకు దాహార్తి తీరుతుందన్నారు. అలాగే పండ్లు, మజ్జిగ సైతం అందించేలా చూడాలన్నారు. కార్యక్రమంలో టీఎన్జీవో అధ్యక్షుడు నాగేందర్ రెడ్డి, ట్రస్మా అధ్యక్షుడు వకీల్, అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయంలో వసతుల కల్పన



గ్రంథాలయాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

జగిత్యాల: నిరుద్యోగ యువత కోసం గ్రంథాలయంలో అన్ని సబ్జెక్ట్‌లకు సంబంధించిన మెటీరియల్‌తో పాటు, మౌలిక వసతులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ స్పందన అన్నారు. శనివారం జిల్లా గ్రంథాలయ భవనాన్ని పరి శీలించారు. ఈ సందర్భంగా మెటీరియల్ ఎంత ఉంది, మౌలిక వసతులను పరిశీలించారు.

విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ముఖ్యం



కంప్యూటర్ కేంద్రం ప్రారంభిస్తున్న ఎంఈవో

ధర్మపురి: విద్యార్థులకు కంప్యూటర్ విద్య ఎంతో ముఖ్యమని ఎంఈవో సీతామహాలక్ష్మి అన్నారు. ధర్మపురి పట్టణంలో శనివారం పాకాల రాజేశ్‌కు చెందిన ఇషా కంప్యూటర్ శిక్షణ కేంద్రంను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులకు ఏ1 టెక్నాలజీతో కూడిన కంప్యూటర్, కూచిపూడి నాట్యం, స్పోకెన్ ఇంగ్లీష్, హ్యాండ్ రైటింగ్ తదితర రకాల తరగతులు ఈ కంప్యూటర్ పరిజ్ఞానం ద్వారా నేర్పించబడుతాయని తెలిపారు. కార్యక్రమంలో కేరళ స్కూల్ కరస్పాండెంట్ చిలువేరు శ్యామ్ సుందర్, నాగ శ్వేత, సీఆర్పీ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

టాక్సీ డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

జగిత్యాల: జిల్లా కేంద్రంలోని టాక్సీ డ్రైవర్స్ అండ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టాక్సీ డ్రైవర్లు, ఓనర్లకు కరీంనగర్ మెడికవర్ ఆస్పత్రి నిర్వాహకులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 110 మంది డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించి షుగర్, బీపీ, 2ఈకో నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కిరణ్, వైద్యులు పూజిత్, కరుణాకర్, చంద్రశేఖర్, సాయితేజ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

కథలాపూర్: మండలంలోని ఇప్పపెల్లి గ్రామానికి చెందిన యాగండ్ల దేవేంద్ర అనే 50 ఏళ్ల మహిళ అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నవీన్‌కుమార్ శనివారం తెలిపారు. ఈనెల 11న దేవేంద్ర ఇంటి నుంచి బయలుదేరి కోరుట్ల పట్టణానికి వెళ్లే ఆర్టీసీ బస్సు ఎక్కారన్నారు. తిరిగి ఇంటికి రాలేదన్నారు. ఆమె భర్త యాగండ్ల నడ్పి భూమయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

వైభవంగా నాటక ప్రదర్శన

జగిత్యాలరూరల్: జిల్లా కేంద్రంలోని అంగడి బజార్‌లో శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి నాటక మండలి ఆధ్వర్యంలో శనివారం రాత్రి నిర్వహించిన నాటిక ప్రదర్శన పలువురిని ఆకట్టుకుంది. చిన్నారులు తమ నృత్యాలతో ఆకట్టుకోగా, మరికొంత మంది శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి జీవిత చరిత్రపై నాటక ప్రదర్శన నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని నాటక ప్రదర్శనను తిలకించారు.



రాఘవపేటలోని హనుమాన్ దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు



రాయికల్ హనుమాన్ ఆలయంలో మూలవిరాట్‌కు అభిషేకం



జగిత్యాల రూరల్: ఆంజనేయస్వామి ఆలయంలో బారులుదీరిన దీక్షాపరులు

ఘనంగా హనుమాన్ జయంతి

జగిత్యాలరూరల్/జగిత్యాలటౌన్/ కోరుట్ల/కోరుట్లరూరల్/మెట్‌పల్లి/మెట్‌పల్లి రూరల్/ రాయికల్/కథలాపూర్/మల్లాపూర్/పెగడపల్లి/సారంగాపూర్/గొల్లపల్లి/మల్యాల: హనుమాన్ జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లోని హనుమాన్ ఆలయాల్లో తెల్లవారుజాము నుంచే హనుమాన్ దీక్షాపరులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. స్వాములు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. కథలాపూర్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కోరుట్లలో ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.



కోరుట్ల హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే సంజయ్ పూజలు



ఎగడపల్లి: బతికపల్లి కొచ్చెరువు గుట్ట భక్తాంజనేయ స్వామి ఆలయంలో హోమం



బీర్‌పూర్ శ్రీఆంజనేయస్వామి ఆలయం వద్ద స్వాముల పూజలు



మెట్‌పల్లిలో శోభాయాత్రలో భక్తులు



గండి హనుమాన్ ఆలయంలో పల్లకిసేవ



జగిత్యాల అభయాంజనేయస్వామి ఆలయంలో శ్రావణి పూజలు

చిరుధాన్యాల్లో పోషక పదార్థాలు



అల్లీపూర్‌లో అవగాహన కల్పిస్తున్న సీడీపీవో



సుద్దపల్లిలో బాలికలు, అంగన్‌వాడీ టీచర్లు ప్రతిజ్ఞ

రాయికల్: చిరుధాన్యాల్లో పోషక పదార్థాలు సమృద్ధిగా ఉంటాయని సీడీపీవో మమత అన్నారు. శనివారం రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలో చిరుధాన్యాలు, ఆహార పదార్థాలపై పోషణ పక్షంలో భాగంగా మహిళలు, బాలింతలు, గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాధ, మెడికల్ ఆఫీసర్ గౌతమి, సఖీ కేంద్రం రజిత, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని చింతకుంటలో శనివారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్షోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు నల్లూరి యశోద, చిప్ప అమృత, స్వరూప పాల్గొన్నారు.

పెగడపల్లి: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో చేపట్టిన పోషణ పక్షోత్సవాలు కొనసాగుతున్నాయి.సూపర్‌వైజర్లు మహేశ్వరీ, సరోజన బాలింతలు, గర్భిణులు, చిన్నారులు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు.

విద్యార్థులకు అన్ని విషయాలపై పరిజ్ఞానం ఉండాలి



గ్రాడ్యుయేషన్ డేలో విద్యార్థులతో నరేందర్‌రెడ్డి

జగిత్యాల: విద్యార్థులకు అన్ని విషయాల పట్ల పరిజ్ఞానం ఉంటే పోటీ పరీక్షల్లో అగ్రగామిగా ఉంటారని అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి అన్నారు. శనివారం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడమే అల్ఫోర్స్ విద్యాసంస్థల లక్ష్యమన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నాటికలు పలువురిని ఆకట్టుకున్నాయి.

బీజేపీ నాయకుల బైక్ ర్యాలీ



బైక్ ర్యాలీ ప్రారంభిస్తున్న బీజేపీ నాయకులు

మల్యాల: గావ్ చలో అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మల్యాల మండల కేంద్రంలో బీజేపీ నాయకులు బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొల్లూరి గంగాధర్, నాయకులు గాజుల మల్లేశం, సాయి కుమార్, నులుగొండ సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

నూతన నియామకం

పెగడపల్లి: బీసీ సంఘం మండల అధ్యక్షుడిగా మండలంలోని రాములపల్లికి చెందిన నీరటి రాజ్‌కుమార్ నియామకమయ్యారు. శనివారం మండల కేంద్రంలో నూతన కమిటీ ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బండారి బీరయ్య, ప్రధాన కార్యదర్శిగా గర్వందుల రాజ శేఖర్‌గౌడ్, సలహాదారులుగా కట్ల సత్తయ్య, చిన్నం తిరుపతి, ముల్క రాజేశం, గర్వంద సతీశ్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా చెట్ల రాజు, దనియాల సురేశ్‌యాదవ్, అధికార ప్రతినిధిగా తౌటక గంగాధర్, కోశాధికారిగా గంగుల కొమురెల్లి, సంయుక్త కార్యదర్శిగా పుల్కం జలపతి, సహాయ కార్యదర్శిగా రామచంద్రం ఎన్నికయ్యారు. నూతన కమిటీని పలువురు నాయకులు అభినందించారు.

ఆర్మీకి ఎంపికైన విద్యార్థికి సన్మానం

పెగడపల్లి: మండలంలోని మద్దులపల్లి తండాకు చెందిన భూక్య సురేశ్ అనే యువకుడు ఆర్మీలో జవాన్‌గా ఎంపికయ్యాడు. మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ స్కూల్‌లో సురేశ్ ఇంటర్ చదివాడు. ఈ సందర్భంగా శనివారం మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు సత్కరించి సన్మానించారు. ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ సురేశ్‌ను ఆదర్శంగా తీసుకుని ప్రతీ ఒక్కరు జీవితంలో ఉన్నతంగా స్థిరపడి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యాదవుల హక్కుల సాధనకు పోరాడుతాం

రాయికల్: యాదవుల హక్కుల సాదనకు పోరాటం చేస్తామని యాదవ సంఘం అడ్‌హక్ జిల్లా అధ్యక్షుడు గన్నవేని మల్లేశ్‌యాదవ్ అన్నారు. శనివారం రాయికల్ మండలం తాట్లవాయి గ్రామంలో సభ్యత్వ నమోదు చేపట్టారు. ప్రతీ ఒక్కరు సభ్యత్వం నమోదు చేసుకుని బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు రాజలింగం, రెబ్బస్ మల్లన్న, గంగాధర్, తిరుపతి, శేఖర్, చిన్నమల్లేశ్, మహేశ్, పెద్దమల్లేశ్, గంగమల్లయ్య, రమేశ్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

జగిత్యాలరూరల్: జగిత్యాల టౌన్–3 సెక్షన్‌పరిధిలోని భవానినగర్, బుడిగజంగాల కాలనీ, అయ్యప్పగుడి, శాంతినగర్, పద్మనాయక దగ్గర, కరీంనగర్ డెయిరీ, కరీంనగర్‌రోడ్ ఏరియా, నర్సింగాపూర్ రోడ్, ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ప్రాంతాల్లో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డీఈఈ రాజిరెడ్డి తెలిపారు.

మల్లాపూర్‌లో అఖండ చాలీసా పారాయణం

మల్లాపూర్: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం వద్ద శనివారం విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో 11 సార్లు హనుమాన్ అఖండ చాలీసా పారాయణం నిర్వహించారు. కార్యక్రమంలో వీడీసీ చైర్మన్ సంగ గంగరాజం, వైస్ చైర్మన్ ఇల్లెందుల తుక్కారాం, హనుమాన్ భక్తమండలి గురుస్వాములు, నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

వెల్గటూర్ : మండలంలోని కుమ్మరిపల్లిలో హనుమాన్ ఆలయ 13వ వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు, యజ్ఞం నిర్వహించారు. గీతా భక్తులు భగవద్గీత పారాయణం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో జక్కుల రామన్న, కొప్పుల విద్యాసాగర్, జక్కుల సత్యం హనుమాన్ మాలధారణ స్వాములు, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గిరి ప్రదక్షిణ



గిరి ప్రదక్షిణ చేస్తున్న భక్తులు

జగిత్యాలరూరల్: జగిత్యాల అర్బన్ మండలం అంబారిపేట శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శనివారం ఘనంగా గిరి ప్రదక్షిణ నిర్వహించారు. ఆలయం ఉన్న కొండ చుట్టూ భక్తులు పెద్దఎత్తున గిరి ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వైభవంగా భీమేశ్వరస్వామి కల్యాణం

జగిత్యాలరూరల్: జగిత్యాల రూరల్ మండలం పొరండ్ల భీమేశ్వరస్వామి ఆలయంలో శనివారం స్వామివారి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి నూతన వస్త్రాలను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలోని ఉత్సవ మూర్తులకు అలంకరించి స్వామివారి కల్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్సీకి వినతి

రాయికల్: మండలంలోని రామాజీపేట శ్రీరామ ఆలయంలో కల్యాణ మండప నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ ఎల్.రమణ, బీజేపీ పార్టీ ఇన్‌చార్జి బోగ శ్రావణిలను కలిసి శనివారం వినతిపత్రం సమర్పించారు. నిధులు మంజూరు చేసి ఆలయాభివృద్ధికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు, సభ్యులు బొమ్మకంటి మురళీధర్, సత్యంగౌడ్, బెజ్జంకి మోహన్, ఆకుల మహేశ్, హరీశ్‌రావు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలులకు విరిగిన చెట్టు



ధ్వంసమైన కారు

జగిత్యాలరూరల్: జిల్లాకేంద్రంలోని ధరూర్ హౌసింగ్‌బోర్డు కాలనీలో శుక్రవారం రాత్రి భారీగా ఈదురుగాలులు వీచాయి. ఇంటి ముందు పార్క్ చేసిన కారుపై చెట్టు విరిగి పడటంతో కారు ముందుభాగం ధ్వంసమైంది.



సాక్షి స్పందన

కథలాపూర్: మండలంలోని భూషణరావుపేట గ్రామశివారులో చెత్త కుప్పలను పంచాయతీ అధికారులు సిబ్బందితో తొలగింపజేసి చదును చేయించారు. ఆయా వాడల్లో నుంచి సేకరించిన చెత్తను కుప్పలుగా పోసి నిప్పంటించడంతో పొగ వల్ల ప్రజలకు శ్వాసకోస సంబంధిత సమస్యలు వస్తున్నాయని ఈనెల 9న 'సాక్షి'లో ఫొటో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు శుక్ర, శనివారం రోజుల్లో చెత్త కుప్పలను తొలగించి ట్రాక్టర్‌తో చదును చేయించారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

'బండి సంజయ్‌ని విమర్శించడం తగదు'



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ధర్మపురి: కేంద్ర మంత్రి బండి సంజయ్‌ను విమర్శించడం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌కు తగదని బీజేపీ నాయకులు అన్నారు. ధర్మపురిలో శనివారం మాట్లాడారు రాష్ట్రంలో బీజేపీ తరుపున 119 నియోజకవర్గాల్లో తమ అభ్యర్థులున్నారా ముందు మీ అభ్యర్థులను చూసుకుని నిలబెట్టండని వ్యంగంగా మాట్లాడడం ఎంత వరకు సమంజసమని అన్నారు. ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారనేది మీరే చెప్పాలని డిమాండు చేశారు. అడ్లూరి బండి సంజయ్‌కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ, మండలశాఖ అధ్యక్షుడు గాజు భాస్కర్, కుమ్మరి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

జగిత్యాలటౌన్: అంబేడ్కర్ జయంతి ఉత్సవాల కరపత్రాన్ని కమిటీ సభ్యులు శనివారం జగిత్యాల తహసీల్ చౌరస్తాలో ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో కమిటీ కన్వీనర్లు నక్క విజయ్‌కుమార్, పేట భాస్కర్, బొల్లి శేఖర్, బెజ్జంకి సతీశ్, బంగారు దీపక్, ధర రమేశ్, బాలె శంకర్, నక్క జీవన్ తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి విజయవంతం చేయాలి

సారంగాపూర్: ఈ నెల 14న సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాలతో పాటు వివిధ గ్రామాల్లో జరిగే అంబేడ్కర్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఉత్సవ కమిటీ జిల్లా కన్వీనర్ బొల్లి శేఖర్ అన్నారు. శనివారం సారంగాపూర్‌లో ఉత్సవ ఏర్పాట్లపై అంబేడ్కర్ సంఘాల నాయకులతో మాట్లాడారు. కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం సారంగాపూర్ మండలశాఖ అధ్యక్షుడు పూదూరి శోభన్, కోకన్వీనర్ నక్క జీవన్, బొల్లారపు దివాకర్ తదితరులు ఉన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు,టీచర్లు

ధర్మపురి: మండలంలోని నక్కలపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2007–2008 విద్యా సంవత్సరంలో 7వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు శనివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. విద్యార్థి దశలో ఉన్న వారంతో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ హోదాల్లో ఉండిపోయారు. అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. తమకు చదువు నేర్పిన గురువులు దాసరి బీమయ్య, బాలె రత్నాకర్, శారద, లక్ష్మణ్, గంగన్నలకు పూర్వ విద్యార్థులు పాదాభివందనం చేసి సన్మానించారు.